విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 16, సెప్టెంబర్2023

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

- ప్రజల దృష్టి మళ్లించేందుకే స్కిల్ డెవలప్మెంట్ కేసు
- ప్రజాక్షేత్రంలో వైసీపీకి పెరుగుతున్న వ్యతిరేకత
- సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి
- కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నారాయణస్వామి

విశాలాంధ్ర - శింగనమల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామిక చర్యని సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్పయాదవ్ లు అన్నారు. శింగనమల నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ 'మేము సైతం బాబుకి తోడు' అనే నినాదంతో స్థానిక టీడీపీ, శ్రేణులు రిలే నిరాహార దీక్షలు శింగనమల మండలం మూడో రోజు కొనసాగాయి. టిడిపికి మద్దతుగా సిపిఐ మూడవరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణ స్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్ లు మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యవతిరేకత రోజురోజుకు పెరుగుతోం దన్నారు. ప్రజల దృష్టిని పక్కదారి పట్టిం చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసును తెరమీదకు తీసుకు వచ్చి ప్రాథమిక ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం వైసీపి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఓటమి భయంతో జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పాల్పడుతూ అరాచకపాలన కొనసాగిస్తున్నాడని ఆరోపిం చారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి 3 లక్షల మందికి పైగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి 85 వేల మం దికిపైగా చంద్రబాబునాయుడు ఉద్యోగాలు కల్పించా రన్నారు. ఆయన్ను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సంబంధిత కం పెనీ లెక్కలను పరిశీలించకుండా కనీసం ఎఫ్ఐఆర్ లో పేరు కూడా లేని చంద్రబాబును అరెస్టుచేయడం శోచనీయమన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమం టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలయం నరసా నాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో శింగన మల మండలం మూడో రోజు దీక్షలో కొనసాగాయి. కార్యక్ర మంలో ఏపీ రైతు సంఘం నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శులు మధు యాదవ్, రాము, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసేమధు, సిపిఐ నాయ కులు నారప్ప, నాగరాజు, బయన్న, రామ సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలకు తరలిరండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్..గోడ పత్రికల విడుదల

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఈనెల 25,26,27 తేదీల్లో బాపట్లలో జరిగే ఏపి వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలకు వ్యవసాయ కార్మికులు, శ్రమ జీవులు, ఆయా కూలీలు కార్మిక సంఘాల నాయకులు తరలి రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో సీపీఐ అనుబంధ సంఘాల నాయకులతో కలసి మహ సభల గోడ పత్రికలు విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కోనేరు రంగారావు కమిటీ సిఫార్స్ ను అమలుచేస్తూ ప్రతి రైతుకు ఎకరా భూమి కేటాయిం చాలని, ఇళ్ళు లేని నిరుపేదలకు ప్రభుత్వమే పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహ సభల మొదటి రోజు సాగు భూము లు, ఉపాధి, సామాజిక న్యాయం నినాదంతో కూలిదండు మహ ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జల్లి విల్సన్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల శేఖర్ ఇతర నాయకులు హాజరౌతా రన్నారు. ఏపి ప్రజా నాట్యమండలి సాంస్కృతిక కార్యక్ర మాలు ఉంటా యన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పెద్దయ్య, ఉపాధ్యక్షుడు సంగప్ప, కార్యదర్శులు శివ, శ్రీనివాసులు, మల్రాయుడు,వెంకటేశులు,నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

మచ్చలేని మహా నాయకుడి అరెస్టు దారుణం

- టిడిపీ మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప...

విశాలాంధ్ర-గుంతకల్లు: రాష్ట్రంలో ఇతర దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న మచ్చలేని మహా నాయకుడు పై అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని టిడిపి మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప అన్నారు శుక్రవారం గుంతకల్లు మున్సి పల్ కార్యాలయం వద్ద పామిడి నగర పంచా యతీ టిడిపి శ్రేణులు బాబు కి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటు మూడవ రోజు రిలే నిరసన దీక్ష చేపట్టారు.దీక్షలో జింకల రామకృష్ణ, వడ్డే శివకుమార్, బొమ్మ మోహన్ కృష్ణ, వై.యు రామాంజనేయులు, అప్పన్న కుమార్, మహమ్మద్ రఫీ,టి.టి. రమణ,మాధవ, సుంకప్ప,3వ వార్డు సూరి, జయకుమార్, రంగ ముని,దూద్ పీరా, మస్తాన్, బి. శివ,రమేష్, శ్రీనివాసులు, గాదిలింగేశ్వర, లకు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్. శ్రీనాథ్ గౌడ్ సంఘీభావం తెలిపారు.చంద్రబాబుకి మద్దతుగా ప్రజలు దీక్షా శిబిరానికి వచ్చి స్వచ్ఛందంగా సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్,యువ నాయకులు అనిల్ కుమార్ గౌడ్,యువ నాయకుడు ఆర్.సంజీవ్ కుమార్ గౌడ్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి ,తలారి మస్తానప్ప, కేశప్ప,మాజీ ఎంపిపి ప్రతాప్ నాయుడు, వాల్మీకి రాము, హనుమంతు, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే పొత్తులు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ: ఓటమి భయంతోనే టీడీపీ-జనసేన పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత బలమైన వ్యక్తిగా ముఖ్య మంత్రి జగన్ మారిపోయాడని చెప్పేందుకు వీరి కలయికే ఒక ఉదాహరణ అన్నారు. స్కిల్ డెవలెప్మెంట్ స్కామ్‌లో చంద్ర బాబు నాయుడు అరెస్ట్ అయిన తరువాత టీడీపీ బలహీన పడిందన్నారు. కేవలం పచ్చ మీడియా తప్ప చంద్రబాబు అరెస్ట్ ను ప్రజలెవరు పట్టించుకోకపోవడంతో ప్రతిపక్ష పార్టీలకు భయం మొదలైందన్నారు. ఇక తాము ఎప్పటికి అధికారం లోకి రాలేమనే భయంతో చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో పాటు పవన్ కళ్యాణ్‌ను జైలుకు పిలిపిం చుకుని హడావుడిగా పొత్తు ప్రకటన చేయించారని తెలి పారు.సీఎం జగన్ సంక్షేమా భివృద్ధి పాలనను ప్రతిపక్ష కార్యకర్తలు సైతం మెచ్చుకుం టున్నారని 175 స్థానాలు గెలుస్తాడనే వణుకు వారిలో మొదలైందని చెప్పారు. ఇక పొత్తుపెట్టుకోకపోతే రాష్ట్ర రాజకీయాల్లో కనుమరుగు కాక తప్పదని ఎటువంటి రాజకీయ సిద్ధాంత చర్చలు లేకుండా హడావుడిగా జైలు బైయట పవన్ తో పొత్తు ప్రకటన్నను చంద్రబాబు చేయించారని పేర్కొన్నారు. ఎంతమంది చంద్రబాబులు పవన్ కళ్యాణ్‌లు కలిసొచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి భయం కానీ వచ్చే నష్టం కానీ ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

గిరిజనులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: గిరిజనుల కొరకు పోరాడితే అక్రమ అరెస్టులా? ఇదెక్కడి న్యాయం ఇదేం.. ప్రభుత్వం పాలన మారాలని ఏపిజి ఎస్ రాష్ట్ర కొశాధికారి కే,యస్, నాగరాజ నాయక్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ ఇలాంటి కేసులకు భయపడం బెదరమని ఇలాంటి కేసులు , మాకు కొత్తేమీ కాదన్నారు. అన్నమయ్య జిల్లాల్లో అడవి భూములను సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని కేసులు ఎత్తివేయా లని డిమాండ్ చేశారు. సీఎం గిరిజనుల పట్ల మమకారం ఉందని చాటు చెప్పుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రమంతా ఉద్యమానికి ఊపిరి పోస్తామని డిమాండ్ చేశారు.దళిత గిరిజన మైనార్టీ బిసి సంఘాలను కలుపుకొని గిరిజనులు చైతన్యం చేసి పోరాటానికి నాంది పలుకుతామని తెలియ జేశారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కృష్ణానాయక్, వై సుంకయ్య, వై.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షునికి ఘన సత్కారం

విశాలాంధ్ర-తాడిపత్రి: బీజేపీ జిల్లా అధ్యక్షునిగా శ్రీ సంధి రెడ్డి శ్రీనివాసులు రెండవసారి ఎన్నిక శుభ సందర్భంగా బిజెపి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వై. రామాంజనేయులు శుక్రవారం ఆయనకు పూల మాల వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంధి రెడ్డి శ్రీనివాసులు బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం రెండోసారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరి లక్ష్మీనారా యణ పాల్గొన్నారు.

కాలువకు టిడిపి నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు అస్వస్థకు గుడి కావడంతో గోవిందవాడ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం అనంతపురంలోని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు స్వాగృహంలో ఉన్నా ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాతింటి వన్నూరు స్వామి, చెవులు వన్నూరు స్వామి, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, మాజీ ఎంపీటీసీ వేమన్న, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, సొంటి వన్నూరు స్వామి, బంగీ లోకేష్, కురుబ నటరాజ్, మహమ్మద్ వలి పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ క్లాప్ ఆటో డ్రైవర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి వద్ద క్లాప్ ఆటో డ్రైవర్లు అర్థ నగ్న ప్రదర్శన నిరసన తెలిపారు.బుదవారం ఏఐటీయూసీ క్లబ్ ఆటో డ్రైవర్ల యూనియన్ కార్యదర్శి మాతయ్య మాట్లాడుతూ రెడ్డి ఏజెన్సీ మ్యాన్ ఫవర్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఆటో డ్రైవర్లు పని చేస్తున్నా రూ. 15వేలు చెల్లిస్తామని చెప్పి రూ. 9275 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఇచ్చే కొద్దిపాటి జీతాలు ఐదు నెలలుగా ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారన్నారు. కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్నా,జిలాన్ ,వేణు,నూర్ బాషా,నబిరసూల్ , క్లాప్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బీబీ జైనబ్బి ఉరుసు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలో మత సామరస్యానికి ప్రతీకగా వెలిసిన 'పాక్ దామన్ హజ్రత్ సయ్యదున్నీసా బీబీ జైనబ్బి రహంతుల్లా అలైహ' అమ్మవారి ఉరుసు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురు వారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు దప్పులు,మేళతాళాలు యువకుల నృత్యాల మధ్య స్వామి వారి షంషేర్‌ను గుర్రంపై ఉంచి పట్టణం లోని ప్రధాన వీధుల గుండ ఊరేగింపుగా జైనబ్బి దర్గా వద్దకు తీసుకొచ్చారు. భక్తులు అమ్మవారి సమాధిని దర్శించు కుని చద్దార్, చక్కర, బెల్లం తులాబారం ఇచ్చిమొక్కులు చెల్లించుకున్నారు. ఖవ్వాలి పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఉద్యోగుల స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని డిఆర్ఓ గాయత్రి దేవి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం నిర్వహించిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల నుంచి 35 అర్జీలు స్వీకరించారు. అర్జీలను పెండింగ్ ఉంచరాదని అధికారులకు సూచించారు.

జిబిసి కెనాల్ గేట్లెత్తిన రైతులు

ఆయకట్టుకు 300 క్యూసెక్కుల సాగునీరు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం నింబగల్ వద్ద జిబిసి కెనాల్ జీరో బై జీరో వద్ద విడపనకల్ మండలం రైతులు, శుక్రవారం గేట్లెత్తి సాగునీరు విడుదల చేసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆయకట్టు కింద మిరప,జొన్న,పత్తి,వివిధ రకాల పంటలను లక్షలాది రూపాయలు అప్పులు చేసి సాగు చేశామని కెనాల్ లో పూడిక, కంపచెట్లు పెరగడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విధిలేని పరిస్థితులలో కాలువకు 300 క్యూసెక్కులు సాగునీరు సరఫరా అయ్యేలా తామే ఎత్తి గేట్లు కంప చెట్లను,వ్యర్థపదార్థాలను తొలగించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,వైయస్ఆర్ సీపీ నాయకులు నాయకులు కరణం భీమిరెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమేష్,జిల్లా ఎస్సీసెల్ నాయకులు సుంకన్న, గడేకల్, డోనేకల్, కడదరబెంచి,ఎస్.తిమ్మాపురం గ్రామ రైతులు కోనప్ప, జయరాముడు, సునీల్‌రెడ్డి, గొరవ ఏర్రిస్వామి, కురుగోడు మల్లురెడ్డి, రామాం జనేయులు, అనిల్ రెడ్డి, ప్రకాష్, భీమసేన, ఉలిగన్న, రాజేష్ పాల్గొన్నారు.

జగన్ ది ఫ్యాక్షనిస్టు మనస్తత్వం..

- చంద్రబాబుది అభివృద్ధి, సంక్షేమ బాట
- మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి
- టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే వైసీపీకి ఒక్క సీటూ కష్టమే
- మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న పరిటాల సునీతమ్మ

విశాలాంధ్ర-రాప్తాడు: సీఎం వైయస్ జగన్ ది టిపికల్ మెంటాలిటీ, ఫ్యాక్షనిస్టు మనస్తత్వమని, చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తారని కర్నూలు జిల్లా మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. దీక్షలకు సంఘీభావంగా మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డితో పాటు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి సాకే నాగరాజు, రైతు సంఘం చలపతి, నరేంద్ర, పాళ్యం ప్రసాద్, జనసేన రాప్తాడు ఇంచార్జి సాకే పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు, డాక్టర్లు, ఫాస్టర్లు పాల్గొన్నారు. ఏరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు చంద్రబాబు అరెస్టు అయ్యాక వైసీపీకి ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని విమర్శిం చారు. స్కిల్ డెవలప్మెంట్ కంపెనీలో ఎలాంటి అవకతవకలు జరగకపోయినా చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ప్రకృతి వనరులను దోచు కోవడం, పక్కనోన్ని హింసించడం జగన్ మెంటాలిటీ అన్నారు. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని తలపించేలా ప్రవర్తిస్తున్న జగన్, చంద్రబాబు అరెస్ట్ వరకు వెళ్లాడంటే ఇక ఆయన పతనాన్ని ఎవరు ఆపలేరన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి చేయకపోయినా కేవలం అక్కసుతోనే కక్షగట్టి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నాడని ధ్వజమెత్తారు. టీడీపీపై మొరిగే ప్రతి కుక్కకు సమాధానం చెప్పే రోజు వస్తుందన్నారు. రాష్ట్రంలో టిడిపికి, వైసీపీకి వేర్వేరు నిబంధన ఉంటుందా అని నిలదీశారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు కలిసి పని చేస్తే జగన్ కు ఒక్క సీటు కూడా రావడం కష్టమన్నారు. చంద్రబాబు త్వరలోనే బయటికి వస్తారని మన పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజల వద్దకు వచ్చి నటించిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని... జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను చూస్తుంటే తన గోతిని తనే తవ్వుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వైసీపీకి పోలీసులు ఏజెంటుగా పని చేస్తున్నారని ఆరోపించారు కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ పంపకుండా ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, సర్పంచులు మిడతల శీనయ్య, ఉజ్జినప్ప, నరేష్, ఎంపీటీసీలు జాఫర్, రవికుమార్, నాయకులు ఇంద్ర, జయప్ప, కేశవ, నారాయణస్వామి, వెంకటరాముడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేదిలేదు

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

విశాలాంధ్ర- శింగనమల: మండల కేంద్రంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నా మన్నారు. శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలంనరసానాయుడు ఆధ్వర్యంలో బాబుతో మేము, సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నిరసన కార్యక్రమంలో వీసభ్యే కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నర్సా నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, ఆనవాయితీగా మారింది. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసు పెట్టడంప్రజల్లో తీవ్ర తిరుగుబాటు వస్తుందని, ఆంధ్ర రాష్ట్రంలో ఒక సైకో పరిపాల నడుస్తుందని, అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేస్తూ, ప్రజలకి ఒక్క రూపాయి అందించి, పన్నుల రూపంలో పది రూపాయలు లాక్కుంటున్నాడని, ప్రభుత్వం పరిపాలనపై ప్రజలందరూ విసుగు చెందు తున్నారని, నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి ప్రజల ఆశీస్సులు పొందుతారని, నిన్నటి రోజున పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి పనిచేస్తాయని చెప్పడం చాలా శుభ పరిణామమని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జన సైనికులు, ఎన్నికల్లో కలిసిమెలిసి పనిచేస్తాయని, తద్వారా ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పి అధికారంలోకి వస్తామని, ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముడ్ అంజినమ్మ, అలం వెంకటనారసానాయుడు, మారుతి నాయుడు, సి.వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి నాగరాజు ,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటటేశ్వరనాయుడు, మాజీ ఎంపీటీసీఅబ్దుల్ జిలాన్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆదినారాయణ, టీయస్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్య దర్శి బండి పరుశురాం, బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరుశు రాం, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్తనారాయణ స్వామి, కాయల సురేష్ యాదవ్, ప్రసాద్ నాయక్, ప్రధాన కార్యదర్శి మాసుద్ వలి, మైనారిటీ పార్లమెంట్యార్య నిర్వహకార్యదర్శి మహ్మద్ గౌస్, వాణిజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

17న మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: వినాయక చవితి పండుగను పురస్కరిం చుకొని నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్ గురూజీ శుక్రవారం ఉరవకొండలో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పర్యా వరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.అవసరమైన వారు (6300858687)ఈ వాట్సాఫ్ నంబర్ ద్వారా పేరు నమోదు చేసుకొని అడ్రస్ వివరాలు పంపాలని సూచించారు.ఈ నెల 17 ఆదివారం ఉదయం 10 గంటలకు ఉరవ కొండ పోలీస్‌స్టేషన్ ఎదుట పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

నాలుగో రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

○భవన నిర్మాణ కార్మికులు ప్రగతి చక్రాలు

○కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపైన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజు కొన సాగాయి. శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు రిలే నిరా హార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో రైతులు వెన్నెముక అయితే, భవన నిర్మాణ కార్మికులు ప్రగతి చక్రాలు అని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఇంటి నిర్మాణాలు జరిగాయంటే ఆ ఇంటి యజమానుల ద్వారా సెజ్ పేరుతో దాదాపు 300 కోట్ల రూపాయలు కార్మిక శాఖ వసూలు చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వాలు సెజ్ గా వచ్చిన ఈ మొత్తాన్ని గుర్తింపు కార్డు ఉన్న ప్రతి కార్మికులకు ప్రమాద బీమా, ప్రసూతి, పెళ్ళికానుక, విద్యార్థులకు స్కాలర్షిప్, ప్రమా దవశాత్తు చికిత్స ఖర్చులు తదితర వాటిని కార్మిక శాఖ కార్మికులకు వర్తింపజేస్తూ ఉండేది. కానీ గత, ప్రస్తుత ప్రభుత్వాలు మాత్రం దీనికి విరుద్ధంగా సెజ్ మొత్తాన్ని సంక్షేమ పథకాలకు ఖర్చు చేసి కార్మికులకు మాత్రం అన్యాయం చేస్తుందన్నారు. న్యాయం చేయాలని కోరారు.

సూర్యేపల్లిలో అరటి గెలలు నరికివేత

విశాలాంధ్ర-పుట్లూరు: మండలంలోని సూర్యేపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయుల చౌదరి అనే రైతు పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు అరటి గెలలు, డ్రిప్పు పైపులు నరికివేశారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి శైలజనాథ్ తోటను పరిశీలించి రైతును పరామర్శిం చారు. రైతు పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి కేసు నమోదు చేయించారు.

బాబును జైలులో పెట్టి పైశాచిక ఆనందం

విశాలాంధ్ర-ఉరవకొండ: చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శుక్రవారం ఉరవకొండ పట్టణంలో వజ్ర కరూరు మండలా నికి చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలి పారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిజాయితీ పరుడైన మాజీ ముఖ్యమంత్రిని అక్రమంగా జైల్లో పెట్టి వైసిపి నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 16, సెప్టెంబర్2023

చంద్రబాబు అరెస్ట్ ముమ్మాటికీ కక్ష సాధింపే

రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన సిపిఐ

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముమ్మాటికి కక్ష సాధించేపేనని కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక బస్టాండ్ కూడలిలో తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట, మం డల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్, మండల సిపిఐ కార్యదర్శి వంకమద్ది రమణ పాల్గొని సంఘీభావం తెలిపారు. సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లా డుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న ముఖ్య మంత్రి జగన్ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. కదిరి తెదేపా ఇం చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ 45 ఏళ్ళ రాజకీయ చరిత్రలో ఏనాడు అవినీతి మచ్చ ఎరు గని మహా నాయకుడిపై అక్రమ కేసులు బనాయించారన్నారు. కార్య క్రమంలో సిపిఐ నాయకులు రాజేష్, ఇలియజ్, సూర్య నారాయణరెడ్డి, తెదేపా నాయకులు అంజనప్పనాయుడు, దండేరవి, దండేగంగ శేఖర్, రామాంజులు, వంకమద్ది మాజీ సర్పంచ్ నరసింహులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చర్చించుకుంటేనే సమస్యలు పరిష్కారం

• జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, ఆర్డిఓ తిప్పేనాయక్

విశాలాంధ్ర-ధర్మవరం: సమస్యలను చర్చించుకుంటే పరిష్కార సులభతరం అవుతుందని ఎస్పీ మాధవరెడ్డి ఆర్‌డిఓ తిప్పే నాయక్, డి.ఎస్.పి విజయ్ కుమార్, ధర్మవరం డిఎస్పి శ్రీని వాసులు, ఎంఈఓ గోపాల్ నాయక్, సిడిపిఓ లక్ష్మీ, లాయర్ సుమలత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో,బత్తలపల్లి రీజన్లో గల పది మండలాల గ్రామస్థాయి నాయకులకు శిక్షణ కార్యక్ర మంలో భాగంగా ముఖ్య అతిథులుగా వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒకే చోట వందలాదిమంది కలవడం ఓ శుభపరిణామం అని, గ్రామాలలో జరుగుతున్న మహిళా సమస్యలు, బాలిక సమస్యలు, డ్రాప్ అవుట్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, తాగుడకు బానిసైన కుటుంబా లకు కౌన్సిలింగ్ ఇవ్వడం ఎంతో ఉపయోగకరమైన పనులు చేయడం నిజంగా అభినందనీయమని తెలిపారు. సమస్యలను చర్చించుకుని నివృత్తి చేసుకోవడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఏదైనా సమాజంలో గాని కుటుంబంలో గానీ సమస్యలు పరిష్కరించుకోవాలంటే కేసులు

మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

శిక్ష వేయడం పరిష్కారం కాదని, తెలిపారు. అవగాహనతో కూడిన పరిష్కారం మీరు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అభినందించారు. ఆర్‌డిటి లాంటి స్వచ్ఛంద సంస్థలు, జిల్లాలోని పలువురు అధికారులు ఇటువంటి విషయాలలో పరిష్కరిస్తే జిల్లాను ప్రశాంతంగా ఉండేటట్లు చేసుకుందామని తెలిపారు. కార్యక్రమానికి ఆర్ డి టి సంస్థ చైర్మన్ తిప్పేస్వామి, సెక్టార్ అధికారి రఫీక్, 92 గ్రామాల నుండి 100 మంది మహిళ నాయకులు, 100 మంది పురుషులు, ప్రతినిధులు, ఆర్డిటి రీజన్ కు సంబంధించిన సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల సేవలు మరువలేనివి.. డీఎస్పీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: విధి నిర్వహణలో పోలీసుల సేవలో మరువలేనివని పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ తెలిపారు. కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో ఎస్సై కేయం లింగన్న బదిలీ కావడంతో ఆయనకు సన్మాన సభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి అని, ఇందులో భాగంగా ఎస్సై రెండు సంవత్సరాలు పైబడి ఈ మండలంలో అంకిత భావంతో విధులు నిర్వహించి ప్రజల మన్నన పొందారన్నారు. అనం తరం ఆయనను డీఎస్పీ, సిఐ, పోలీసులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో సిఐ రాగిరి రామయ్య, ఎస్సైలు నరసింహులు, దాదా పీర్, పోలీసులు, ఎంపీపీ భర్త రెడ్డప్పరెడ్డి, వైసీపీ నాయకులు మటన్ శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

కేసులు, అరెస్టులు టీడీపీని ఏమీ చేయలేవు

▸ బాబుతోనే నేను కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: కేసులు అరెస్టులతో టీడీపీ శ్రేణు లను భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో జరిగిన బాబుతోనే నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిరసన కార్యక్రమాల్లో జనసేన, సిపిఐ నాయకులు కూడా మద్దతు పలికారు. శ్రీరామ్ మాట్లాడుతూ చంద్ర బాబును అరెస్టు చేయడం వల్ల టిడిపి శ్రేణులు భయపడతారన్న అపోహలో వైసీపీ నాయకులు ఉన్నారని మీరు ఎంత అణిచివేసే ధోరణితో ప్రవర్తిస్తే అంత ముందుకు దూసుకెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, గోనుగుంట్ల విజయ్ కుమార్, మండల నాయకులు రమేష్ బాబు, కరణం ప్రభాకర్ నాయుడు, తుమ్మల మనోహర్, అశ్వర్థరెడ్డి, సోమల వినోద్ బాబు, చికెన్ తిరుపాలు తుమ్మల సూరి, గద్దం మోహన్, మల్లెల నారాయణస్వామి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నీళ్ల వంతు కోసం ఘర్షణ..

– వ్యక్తి తలపై కొడవలితో దాడి.. తీవ్ర గాయాలు

విశాలాంధ్ర, గోరంట్ల : మండల పరిధిలోని వానవోలు పంచాయతీ, కొలిమి పల్లిలో దారుణం చోటుచేసుకుంది. బోరు బావి వద్ద నీళ్ల వంతు కోసం ఇరువురు ఘర్షణ పడ్డారు. చెంద్రాయుడు తల మీద కేశవ అనే వ్యక్తి కొడవలితో దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దాడి చేసిన కొలిమిపల్లి కేశవ పరార య్యారు. గాయపడిన వ్యక్తి భార్య తెలిపిన వివరాల మేరకు...గోరంట్ల మండలము వానవోలు పంచాయతీ కొలిమిపల్లి చెందిన చంద్రాయుడు ఇతని దూరపు బంధువు కేశవ నీళ్ల వంతు కోసం గొడవపడి తన భర్త తలపై దాడి చేసాడని చంద్రాయుడు భార్య మీడియాకి తెలియజేశారు. చంద్రాయుడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు . ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు.

మెరుగైన వైద్య సేవలందించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రామాల్లోనే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ తెలిపారు. బండ్లపల్లి పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతి ఇంటికీ వైద్య సిబ్బంది తిరిగి వైద్య చికిత్సలు నిర్వ హించాలన్నారు. రక్త పరీక్షలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, షుగర్ తదితర జబ్బులను గుర్తించి వారికి మం దులు ఉచితంగా అందజేయాలన్నారు. కార్యక్రమాన్ని ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ఆరోగ్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని పూజలు

విశాలాంధ్ర-గుడిబండ: తెదేపా నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తుమ్మల మారెమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం వైకాపా దుర్మార్గపు పాలనకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, లాయర్ శివకుమార్, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు, మాజీ ఎంపీ టీసీలు క్రిష్టప్ప, రాజేంద్ర భోజరాజు, పురుషోత్తం, నారాయ ణప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప పాల్గొన్నారు.

నిరాహార దీక్షకు సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముదిగుబ్బలో నిర్వహించిన నిరాహార దీక్ష కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిల్లు కుల్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ నియంతల వ్యవహరిస్తూ నిరంకుశ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గద్దె దించ డానికి తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటానికి సిపిఐ పార్టీ కూడా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా స్థానిక సిపిఐ నాయకులు సహాయ కార్యదర్శి తిప్పయ్య, గుంజేపల్లి కృష్ణయ్య, రాధాకృష్ణ ,ఆదెప్ప, లింగప్ప, శ్రీరాములు ,ఈశ్వర నాయక్, వెంకటేశ్వర నాయక్ ,ము స్కిన్, మహమ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

విజేయుడుగా తిరిగి రావాలని నమాజ్

విశాలాంధ్ర- ఓ డి సి రూరల్: మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, తమ ప్రమేయం లేని కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న కేసులో విజయం సాధించి విజేయుడై తిరిగి రావాలని మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నమాజ్ చేసి అల్లాను ప్రార్థించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టిడి జనార్ధన్, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, కేంద్ర కార్యాలయ రిసెప్షనిస్ట్, హజ్ కమిటీ మెంబర్ అసన్ అహ్మద్, పుట్టపర్తి నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పొగాకు జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నమాజు చేసి అల్లాను ప్రార్థించారు.

విశాలాంధ్ర - హిందూపురం: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రాజ కీయ కుట్ర వల్ల జరిగిన అన్యాయం విషయంలో భగవం తుడు అనుగ్రహం కలగాలని, కష్టాలు తొలిగి ఎప్పటి లాగానే ప్రజా సేవచేసే అవకాశం అల్లా కల్పిం చాలని, హిందూపురం ముస్లిం మైనార్టీలు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు దువా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షఫీవుల్లా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు హిదాయత్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అజ్మతుల్లా, టిఎన్టియుసి నియోజవర్గ అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి దాదాఖాన్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దాదా పీర్, సీనియర్ నాయకులు నబిరసూల్, అంజాద్, ముబరక్ బాషా, హైదర్ వలీ, సనావుల్లా, అబ్దుల్ రెహమాన్, అల్లాబాకష్, అజ్మత్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

విశాలాంధ్ర-నల్లమాడ: చంద్రబాబునాడు జైలు నుంచి త్వరగా బయ టకు రావాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గం మాజీ మంత్రి, పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని నాగలకట్ట వద్ద వున్న శివాలయం వద్ద శుక్ర వారం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో 101 టెంకాలు కొట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ కేశవరెడ్డి, పఠాన్ బాబావలి, పల్లపు ప్రతాప్, మంజునాథ్ రెడ్డి, పుట్ల రవీంద్ర కె,సుబ్బిరెడ్డి. శివ ప్రసాద్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి. నరసింహులు మా భాష, రవీందర్ నాయక్. నారాయణ నాయక్, గన్ రెడ్డి, మణికుమారి. పాపారాయుడు , తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మరోసారి అధికారమిస్తాయి

• ఎమ్మెల్యే తిప్పేస్వామి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రం నందు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని కృషి చేస్తున్నారు. ఇంకా అర్హత ఉండి ఎవరైనా సం క్షేమ పథకాలు రాలేదంటే వెంటనే సచివాలయ పరిధిలోని నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఒక్క లిగా కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీడీవో రామారావు, జడ్పిటిసి బియన్ భూతరాజు, ఎంపీపీ రాధమ్మ, కో ఆప్షన్ నెంబర్ తోషిప్ ఖాన్, ఈఓఆర్డి నాగరాజు, ఏవో నారా యణప్ప, సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ శివ కుమార్, సర్పం చులు డిఎల్ యంజరేగౌడు, రంగ స్వామి, సతీష్, జగ దాంబ, క్రిష్టప్ప, లక్ష్మీనారాయణ, మండల్ ఎస్సీ సెల్ రమేష్, బీసీ సెల్ పాండు, స్థానిక నాయకులు హనుమంత రాయుడు, నటరాజ్, డీలర్ సంఘం అధ్యక్షులు నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మంజు నాథ్, సాహిద్, తిమ్మేగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలు అందుకున్న పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబు కుమారుడు నిఖిలేష్ బాబు 2023 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 600 మార్కులకు 550 మార్కులు సాధించి ప్రతిభ కనపరచినం దున శుక్రవారం సత్యసాయి జిల్లా పోలీస్ భవనము నందు పోలీసుల పిల్లలు 500 మార్కులు పైన సాధించిన వారం దరూ 23 మందికి ఎస్పి మాధవరెడ్డి చేతుల మీదుగా ఎస్సై రమేష్ బాబు భార్య రాధిక కలసి తమ కుమారుడు నిఖిలేష్ బాబుసాధించిన ప్రతిభా పురస్కారాన్ని మరియు నగదు బహుమతి రూ.5 వేలు అందుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తను కూడా 2001లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కుల సాధించి అప్పట్లోనే రూ.వేయి బహుమతిగా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.

ఇంజనీర్లకు సన్మానం చేసిన రోటరీ క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రోటరీ క్లబ్ వారు శుక్రవారం ఇంజనీర్స్ డే సందర్భంగా మున్సిపల్ ఆఫీసులో గల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణను, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీరును, వారి సిబ్బందిని, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సిబ్బందిని, శ్రీనివాసరెడ్డి ఇంజనీ ర్ను ఘనంగా సత్కరించారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జైసింహ కోశాధికారి సుదర్శన్ గుప్తా సీనియర్ రోటోరియన్ రమేష్ మాట్లాడుతూ నేటి భారతదేశ ఇంజనీర్ల ప్రగతి ఇతర దేశాలలో కూడా మంచి గుర్తింపు పొందిందని, అలాంటి వారిలో భారతీయుల ప్రతిభను ప్రపంచానికి చాటిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వ రయ్య ఒకరు అని తెలిపారు.

మహిళా మావోయిస్టు అరెస్ట్

విశాలాంధ్ర-పుట్టపర్తి: కొత్తచెరువు పోలీసులు మహిళా మావోయిస్టు పార్టీ వెస్టన్ గాడ్స్ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ మరువపల్లి రాజి అలియాస్ సరస్వతిని అరెస్టు చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డి విలేకరు లతో మాట్లాడుతూ ఈమె 1999 సంవత్సరం నుండి మావోయిస్టు నేత రఘు భావజాలానికి ఆకర్షితురాలై పార్టీలో చేరిందన్నారు. అప్పటినుండి మావోయిస్టు కార్యక లాపాల్లో చురుగ్గా ఉండి ఇంచలం చెలుగా ఎదిగి పార్టీలో కీలక స్థానంలో ఉందన్నారు. ఏమే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడైన వెస్టన్ గాడ్స్ స్పెషల్ జోన్ కమిట కి ఇన్చార్జ్ అయిన సంజయ్ దీపక్ రావును 2007వ సంవత్సరం పెళ్లి చేసుకుందాం అన్నారు. మరో పులి రాజు ప్రస్తుతం బెంగళూరులోని నివసిస్తూ ఉండి కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు ఆంధ్ర రాష్ట్రాల్లో మావోయిస్టు కార్యకర్తలు సాగిస్తుందన్నారు. పార్టీ కార్యాచరణలో భాగంగా దాడులను రచించడం యువ తను రిక్రూట్ చేసుకోవడం వారికి శిక్షణ ఇవ్వడం మరియు పార్టీకి బలవం తంగా నిధులు సమకూర్చడంలో మంచి అనుభవం ఉందన్నారు. కొత్తచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు ఉన్నతాధికారులకు రాబడిన సమాచారం ప్రకారం డిఎస్పీ వాసుదేవన్ ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పుట్టపర్తి రూరల్ ఇన్స్పెక్టర్ రాగిరి రామయ్య, కొత్తచెరువు ఎస్సై లింగన్న, సిబ్బందితో కలిసి మహిళా మావోయిస్టు అరెస్టు చేయడం జరిగిందన్నారు . అనంతరం మహిళా మావోయిస్టు మరువపల్లి రాజిని కోర్టులో హాజరు పరిచే రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల

దరఖాస్తు గడువు పెంపు..

ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 30వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎ, బిఎస్సి, బీకాం కోర్సులలో చేరడానికి ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు/ పాలిటెక్నిక్/ ఐటిఐ పాసైనవారు నేరుగా అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. డిగ్రీ కోర్సులు అన్నీ కూడా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధించడం జరుగుతుందని తెలిపారు. అడ్మిషన్ మరిన్ని సమాచారాల కొరకు సెల్ నెంబర్ 9290198899 కు సంప్రదించ గలరు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు.

మట్టి వినాయకుడిని పూజించాలి..

పర్యావరణాన్ని పరిరక్షించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-సోమందేపల్లి: వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని పర్యా వరణాన్ని పరిరక్షించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం, మండలంలోని సాయి నగర్ నందు ఇంటింటికి ఆరోగ్య రక్ష కార్యక్రమం అనం తరం శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా మట్టి గణపతి విగ్రహా లను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం అనే పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గణపతి పండుగను పుష్కరించుకొని ప్రజలందరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను నివారించి పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షించేం దుకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్, శ్రీ కె.కార్తీక్,పెనుకొండ, ఏపిపిసిబి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పివి. కిషోర్‌రెడ్డి, ఏపిపిసిబి ఏఈఈ కృష్ణా రెడ్డి, డిఎంఅండ్ హెచ్‌ఓ ఎస్‌వి కృష్ణారెడ్డి సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, తాహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వం రావు, ఈఓ ఆర్‌డి నాగరాజు రావు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటమి భయం చుట్టుకుంది

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి పరిస్థితిలో వైఎస్సార్సీపీ పార్టీకి ఓటమి భయం చుట్టుకుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వారి స్వగృహం లో విలేకరులతో వారు మాట్లాడుతూ జనసేన టిడిపి పొత్తు శుభ పరిణామం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వీకరిస్తున్నామని, రాష్ట్ర ప్రజలు కూడా స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ ఇరు పార్టీల కలయిక వైసిపి పార్టీ వాళ్లకు గుండెల్లో వణుకు పుట్టుకుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి లేదని ఓటమి భయముతో దిక్కు తోచని పరిస్థి తుల్లో అవాకులు, చవాకులు పేరు తినడం మంచిది కాదని హెచ్చరించారు. వైసిపి వాళ్లకి మతి భ్రమించి, పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఇంజనీరింగ్ ప్రతిభకు నిలువుటద్దం విశ్వేశ్వరయ్య

విశాలాంధ్ర-ధర్మవరం: ఇంజనీరింగ్ ప్రతిభకు నిలువు టద్దం విశ్వేశ్వరయ్య అని మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీరింగ్ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని ఇంజనీరింగ్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి మాట్లాడుతూ మాట్లా డుతూ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం ఇంజనీరింగ్ కీలకంగా మారిందన్నారు. విశ్వేశ్వరయ్య సేవలకు గుర్తింపుగా ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంతో పాటు, దేశంలోని ఎనిమిది విశ్వవిద్యాల యాలు ఆయనకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేయడం విశేషమని తెలిపారు. విశ్వేశ్వరయ్య ప్రతిభా సామర్థ్యాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుధా రాణి, హెరాన్నూరు స్వామి, ఏఈలు. హరీష్ కుమార్, ప్రతాప్, శిరీష, కళావతి, ఈ-1.ఆసిఫ్, ఈ-2.కిరణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ శివ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల యొక్క పునర్వ్యవశీకరణ అంశముపై ఆర్డిఓ తిప్పే నాయక్ రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఎమ్మార్వో యుగేశ్వరి దేవి పాల్గొన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ ధర్మవరం మార్బుల్ పరిధిలోని నెహ్రూ నగర్ లో ఎంపీపీ స్కూల్ నందు నాలుగు పోలింగ్ స్టేషన్లో రెండింటిని (పోలింగ్ స్టేషన్ నెంబర్ 218,219) తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ని ఎస్జీవో హెూం కు తదుపరి బీసీ హాల్కు మార్చాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. రూరల్ పరిధిలో రావులచెరువు నందుగల పోలింగ్ కేంద్రం నెంబర్ 267ను పంచాయితీ కార్యాలయం నుండి జిల్లా పరిష త్తుకు తదుపరి తుంపర్తి నందు ఎంపీపీ స్కూల్ బిల్డింగ్ నిర్మాణంలో ఉన్నం దున ఆర్డిటి స్కూల్ నందుకు మార్చుటకు ప్రతిపాదించడం జరిగిం దన్నారు. ముదుగుబ్బ మండలం దురుగల్లు నందు గల పోలీస్ స్టేషన్ నెం బర్ 59 ని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జడ్పీహెచ్ఎస్ స్కూలు కు మార్చామని, 1400 కంటే ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ స్టేషన్లకు కొత్త పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడం జరిగిందన్నారు ఈ అన్ని రాజకీయ పార్టీల సమ్మతి మేరకు కలెక్టర్ వారికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని వారు తెలిపారు.

క్రీడల్లో కొత్తపేట ఆణిముత్యాల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల పట్టణంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్జిఎఫ్ఐ జిల్లా సాయి ఆటల పోటీలలో పట్టణంలోని కొత్తపేట బాలి కల ఉన్నత పాఠశాల బాలి కలు వివిధ క్రీడల్లో ప్రతిభ ను కనపరచారని హెచ్‌ఎం మేరీ వర కుమారి పేర్కొన్నారు. కబాడీ పోటీల్లో అండర్-17లో బి.నవ్య, కే.తానియా, ఆర్.అస్మిత, టి.నాజరిన్, అండర్-14లో హారిక-2. బృందం, అత్లెటిక్స్‌లో నూరు మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానములో బి.నవ్య, లాంగ్ జంప్ అండర్ 17 లో బి. దివ్యా- మొదటి స్థానం, కె.తానియా- రెండవ స్థానం, షార్ట్ పుట్ అండర్ 17లో కె.తానియా రెండవ స్థానం రావడం జరిగిందన్నారు.